# త్యాగాల పార్టీ కాంగ్రెస్



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 27 మార్చి, 2024 | పేజీలు : 06

# వైభవంగా సాగుతున్న కొమ్మాల జాతర



**ప్రజాపక్షం/గీసుకొండ :** తెలంగాణలోనే రెండవ యాదాద్రిగా పేరుగాంచిన కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరకు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన భక్తులు, రాజకీయ ప్రభలతో జాతర వైభవంగా జరుగుతుంది. మంగళవారం ఉదయం దుగ్గొండి, చెన్నారావుపేట, నల్లబెల్లి, నర్సంపేట, గీసుకొండ, సంగెం మండలాల ప్రభలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివచ్చారు. నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రభలను గిర్నాబావిలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్‌లు ప్రారంభించారు. గిర్నిబావి నుంచి ఆలయ ఆర్చ్ వరకు ట్రాఫిక్ జామ్ కావడంతో నర్సంపేట వరంగల్ వైపు వెళ్లే వాహనాలను మచ్చాపూర్, ఎలుకుర్తి, లక్ష్మీపురం, దుగ్గొండి మీదుగా బస్ సర్వీసులను నడిపించారు. భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ ఆధ్వర్యంలో మామునూరు ఏసీపీ తిరుపతి, గీసుకొండ సీఐ పవన్‌కుమార్, ఎస్సైలు వెంకన్న, జాని పాషాతోపాటు నలుగురు సీఐలు, పది మంది ఎస్సైలు, 150 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఈవో శేషగిరి పర్యవేక్షించారు. గీసుకొండ మండల పంచాయతీ అధికారి ఆడెపు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఐదుగురు కార్యదర్శులను టీమ్‌గా ఏర్పాటుచేసి 50 మంది సిబ్బందిచే పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. తాగునీటి సమస్యలు లేకుండా ట్యాంకర్లతో నీటిని అందించారు.

### భారీ ప్రభ బండిని ప్రారంభించిన ఎంఎల్ఎ

కాంగ్రెస్ నాయకుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి ఏర్పాటుచేసిన 55 ఫీట్ల ప్రభ బండిని కొమ్మాల బస్టాప్ వద్ద ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, ఎంపీటీసీలు గోపాల్, అల్లం బాలకిషోర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, చాడ కొమురారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు లావుడ్య రాజు, కోల వేణు, మండల రాజు, మూడు వీరేందర్, లడె రాజేశ్వర్‌రావు, బత్తిని భాస్కర్ పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లిప్రతినిధి :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కంకణ బద్దులై పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరా వు అన్నారు. మంగళ వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావే శం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏఐసిసి అధికార ప్రతినిధి సుజాత పాల్,వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీ కత్తి వెంకట స్వామి,స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్,డిసిసి అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల విశ్వాసం పొందితే పదవులు అనేది వాటంతట అవే వస్తాయన్నారు.వరంగల్ పార్లమెంట్ ఎన్నిక లల్లో కొత్త,పాత అనే తేడా లేకుండా అందరు కలిసి కట్టుగా పనిచేయాని సూచించారు. నియోజకవర్గ అభివృద్దే ద్యేయంగా ప్రజల సమస్యల పరి ష్కారమే ద్యేయంగా పనిచేశానని ప్రజలు నాపై నమ్మకం ఉంచి రాష్ట్రంలోనే అధికమెజార్టీ ఇచ్చిన 10 మందిలో నేను ఉన్నానని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అందులో గెలిచిన నుండి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిషలు పనిచేస్తున్నామని అన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కండ్లలో ఆనందం చూడటమే ద్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల అని చెప్పి ఏ ఒక్కరికి ఇండ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు.ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ గృహనిర్మాణంతో ఇండ్లలేని పేదల కోసం నియోజకవర్గానికి 3,500 ఇండ్లను ఇవ్వడానికి శ్రీకారం చుట్టిందని త్వరలోనే ఎంపి ఎన్నికల తర్వాత ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ ఎంపిని గెలిపించే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికునిలాగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యకర్తల సమావేశం లో రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కటంగూరి రాంనర్సింహరెడ్డి, జిల్లా నాయకులు అప్పం కిషన్, బుర్ర కొంరయ్య, పట్టణ అధ్యక్షుడు దేవన్, పిప్పాల రాజేందర్, చాడ రఘునాథ రెడ్డి, పులి తిరుపతిరెడ్డి, స్థానిక కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంఎల్ఎ జిఎస్ఆర్

**ప్రజాపక్షం/భూపాలపల్లిటౌన్ :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశీంపల్లి నుంచి భూపాలపల్లి అభివృద్ధి కోసం కాశీంపల్లి నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12వ వార్డ్ మాజీ కౌన్సిలరు తాటి ఐమావతి పిఎసిఎస్ డైరెక్టర్ పులి వేణు గోపాల్ గౌడ్, భూపాలపల్లి లారీ అసోసియేషన్ కోశాధికారి, జాయింట్ సెక్రెటరీ బేతు రమేష్, గండి చిరంజీవి, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ నాగపురి సమ్మయ్య గౌడ్, కోల్ ట్రాన్స్పోర్ట్ సహాయ కార్యదర్శి రేళ్ళ కుమార్, జిల్లా



నాయకులు, నిమ్మల దశరథ్, జీవన్, కుమార్, సుమారు వంద మంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సల్లూరి సమ్మయ్య, ముత్యాల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ నాయకులు కట్టంగూరి రామ్ నరసింహ రెడ్డి, పీసీసీ సభ్యుడు చల్లూరి మధు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు విస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



వివరాలు మెయిన్‌లో...

# నిల్చోవడానికి నిలువ నీడ లేక అవస్థలు


2 లో

# నిల్చోవడానికి నిలువ నీడ లేక అవస్థలు

### రోడ్డుపై బస్సుల కోసం పడిగాపులు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణంలోని ఉన్న అన్ని గ్రామాలను అభివృద్ధి చేయాలన్న తపనతో గ్రామాల అభివృద్ధి దిశలో ఉండే విధంగా ఎన్ని ప్రయత్నాలు చేసిన గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడినట్లే ఉండిపోయింది. గోవిందరావుపేట మండలంలో మేజర్ గ్రామ పంచాయతీలైన పస్రా, చల్వాయి, గోవిందరావుపేట గ్రామాలు 163 నేషనల్ హైవే మీద ఉన్న ఈ గ్రామాలకు ఎప్పుడు రద్దీగా రాకపోకలు సాగుతున్న ఈ గ్రామాలలో నిలబడదానికి, కూర్చోవడానికి ప్రయాణికులకు ఎలాంటి సదుపాయం లేకుండా బస్టాండ్ లేకపోవడం విడ్డూరంగా ఉంది. తెలంగాణ రాకముందు అయినా సరే బస్టాండ్ లేదనుకున్న తెలంగాణ వచ్చాక అయిన అభివృద్ధి చెంది ఆయా గ్రామాల్లో బస్టాండ్ నిర్మించాలని ఎంతో కాయసుపడ్డ ప్రజలకు నిరాశ ఎదురయ్యింది. అన్ని వేళలా ఈ గ్రామాల్లో ప్రయాణికులకు ప్రయాణం చేయడానికి ఒక బస్టాండ్ లేక ప్రజలు నానా తంటాలు పడుతున్న ఎండొచ్చినా, వానచ్చినా, ఏ కాలంలో ఏ సమస్య వచ్చిన ప్రజలకు ఉండదానికి కనీస సౌకర్యాలతో బస్టాండ్ లేక ఇబ్బందులకు గురువుతున్న ఎంతో మంది రాజకీయ నాయకులు వస్తున్న పోతున్న మేజర్ గ్రామ పంచాయతీలైన ఈ మూడు గ్రామాల్లో హైవే మీద బస్టాండ్ లేదని తెలిసి కూడా తగు సౌకర్యాలతో బస్టాండ్ నిర్మిద్దామన్న ఆలోచన చేయని, రాని రాజకీయ నాయకులు వచ్చిపోతున్నారు. ఎన్నో ఏళ్ల నుండి పస్రా గ్రామ పంచాయతీ చుట్టు ప్రక్క నుండి సుమారు 20 గ్రామాలలో ఉన్న ప్రజలు గ్రామాల నుండి పస్రా రాకపోకలు సాగుతున్న జన సముదాయం ఎప్పుడు కొనసాగుతున్న ఈ గ్రామంలో ఇంత వరకు ప్రజా ప్రతినిధులు గాని రాజకీయ నాయకులు గాని బస్టాండ్ కోసం తగు ప్రయత్నాలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని వీలైనంత



త్వరగా బస్టాండ్ సమకూర్చే విధి విధానం ఆలోచించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఎంతో మంది రాజకీయ నాయకులు వచ్చిపోతున్న మండలంలోని హైవే మీద ఉన్న ఈ మేజర్ గ్రామ పంచాయతీలలో బస్టాండ్ ఇంత వరకు స్థాపించకపోవడం విస్మయానికి గురిచేస్తుందని త్వరగా మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీలో బస్టాండ్ నిర్మించి ప్రజలు పడుతున్న ఇబ్బందులు నుండి త్వరగా పరిష్కారాన్ని చూపించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ

**ప్రజాపక్షం/ములుగుజిల్లా ప్రతినిధి :** వేసవి కాలంలో గ్రామాలలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో త్రాగునీటిపై సమీక్ష సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాల వారిగా జనాభా, నీటి నిల్వ సామర్థ్యం, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఫిల్లింగ్, హ్యాండ్ పంప్స్, వాటి పనితీరు గురించి అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉన్న హ్యాండ్ పంప్స్‌ను మరమ్మత్తులు చేసి వెంటనే ఉపయోగంలోకి తేవాలని సూచించారు. వేసవి కాలంలో త్రాగునీటి విషయంలో అధికారులు వాటర్ రిజిస్టర్‌ను నిర్వహించాలని గ్రామంలో నూతనంగా మంజూరైన పనులు మరమ్మత్తులు చేసిన పనుల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. నీటి ఎద్దడి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని రాబోయే మూడు నెలలలో గ్రామాలలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్‌కుమార్, ఎన్‌పిడిసిఎల్ డిఈ నాగేశ్వర్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ మల్లేశం, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల పరిశీలన

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని లక్ష్మీ దేవిపేట, లక్ష్మీ పురం గ్రామాలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కూలీలు చేసిన పనులను మంగళవారం క్వాలిటీ కంట్రోల్ అధికారి కేతావత్ ధరమ్ సింగ్ పరిశీలించారు. లక్ష్మీ దేవిపేటలో తుమ్మల కుంట, పెద్దమ్మకుంట, రోడ్డు పనులను పరిశీలించి అనంతరం లక్ష్మీ పురం రోడ్డు పనులను పరిశీలించారు. వారి వెంట టెక్నికల్ అసిస్టెంట్ కోరే కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు రాధిక, భాస్కర్, సారంగపాణి, రామాచారి, మెట్లు శ్రీను, బిక్షపతి, తదితరులు ఉన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొత్తూరి రవీందర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కొత్తూరు రవీందర్ నియమితులయ్యారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ధర్మసమాజ్ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఇంచార్జ్ మేకల సుమన్ హాజరయ్యారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఏజెండా అంశాల మీద చర్చించారు. ఏప్రిల్ 30 వరకు జరగనున్న మహనీయుల ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం నూతన జిల్లా కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కొత్తూరు రవీందర్,ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కందే రవి, కోశాధికారి బొజ్జపల్లి మహర్షి, కార్యదర్శి మందపల్లి హరీష్, మీడియా ఇంచార్జ్ దొమ్మటి రవీందర్ నియమితు లయ్యారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ, ఇంత పెద్ద బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజు, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి సుమన్ కి ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల నాయకు లదరికీ, కార్యకర్తలకు శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని ఎల్లవేళలా కాపాడుకుంటూ జిల్లాలో పార్టీ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మంగళపల్లి రాజ్ కుమార్, శ్యామ్, కుర్రి స్వామి, పొనగంటి సతీష్, బండారి దశరథం, మోకిడి అశోక్, వంతడుపుల సాత్విక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పూర్తి చేయుటకు సమష్టిగా పని చేయాలి

### ఆర్‌డిఓ డీ ఎస్ వెంకన్న



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** రానున్న ఎంపీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయుటకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆర్డీవో డీఎస్ వెంకన్న అన్నారు. మంగళవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీఎస్ వెంకన్న ఘనపూర్ మండలంలోని బిఎల్ఓ సూపర్ వైజర్లకు, సెక్టోరియల్ అధికారులకు, బిఎల్ ఓ లకుఎన్నికల నిర్వహణ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు ఓటరు జాబితాలోని మొదటి పేజీలో పోలింగ్ కేంద్రం నంబర్ పోలింగ్ కేంద్రం పేరు, లొకేషన్ ఇతరత్రా వివరములు సరిగ్గా ఉన్నాయా అనేది పరిశీలన చేసుకోవాలన్నారు. డబుల్ అలాగే మరణించిన ఓటర్లు,ఊరు మార్పిడి జరిగిన జాబితాలు తయారు చేయాలని చెప్పారు. 85 సంవత్సరాలు దాటిన, అంగ వైకల్యం ఉన్న ఓటర్లు అందరికి 12డి ఫారాలు పంపిణీ చేయాలని వారి వద్ద నుండి మరల 12డి ఫారాలు తీసుకుని కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. ఆ ఫారం ద్వారా వారు ఇంటి నుండే ఓటు వేసే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. సెక్టోరియల్ అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల గురించి స్వయంగా పర్యవేక్షించి నివేదిక ఇవ్వాలని బిఎల్ఓలు సెక్టోరియల్ అధికారులు సూపర్వైజర్ అధికారులు అందరూ ఎన్నికల విధులలో పై అధికారులు చెప్పిన సూచనలు తూ.చా తప్పకుండా పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్, ఎన్నికల డీటీ రాజేష్, సిడిపిఓ ఫ్లోరెన్స్, సెక్టరియల్ అధికారులు బిఎల్ ఓ సూపర్వైజర్ అధికారులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వారు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆమె తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యుడు బర్మా రాజయ్య, యూత్ నాయకులు బలిజ రాజు, తాదూరి సునీల్ ,పాలకుర్తి నాగరాజు దామెర శ్రీను, బొల్లం నాగరాజు, పులి రవి, మేకల అనిల్ మహమ్మద్ మోసిన్ అలి మహమ్మద్ షాహిద్ అమీర్ బాబా, మహమ్మద్ అరాఫత్, కాసర్ల తిరుమలేశ్, రొయ్యల రాజు, గుర్రం రాజు, జక్కుల శివ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల బ్లాక్ ఇంచార్జ్ శ్రీరాములు, మాజీ సర్పంచ్ బొందయ్య పాల్గొన్నారు.

## దేవాలయ భూమిని కాపాడండి

**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** జనగామ జిల్లా ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ ప్రక్కన గల శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ భూమిలో కొందరు ఫెర్టిలైజర్ షాపు వ్యాపారస్తులు రాజకీయనాయకుల అండదండలతో సోమవారం రాత్రికి రాత్రే రేకులతో చుట్టూ ఫన్సింగ్ వేసి కబ్జా చేయడం జరిగింది. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎవరైతే దేవాలయ భూమిని కబ్జాకు పాల్పడ్డారో వారిపై సంభధిత అధికారులు చట్టపరపమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశల వారిగా ఉద్యమాన్ని ఉధృత చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ గోనెల రమేష్, కో కన్వీనర్ గుర్రపు అరవింద్, మండలం కో కన్వీనర్ నీల అనిల్, గోరక్ష ప్రముఖ్ సందీప్, ఎస్సీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ముక్క స్వామి, హిందూవాహిని గాధం రాకేష్, మంగ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు రాక విద్యార్థులు చదువుకు దూరం

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సరైన సమయంలో పాఠశాలకు రాక విద్యకు పిల్లలు దూరమవుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టివిఎల్ రవి డిమాండ్ చేశారు. మంగపేట మండలంలోని అబ్బాయి గూడెం నర్సాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు రాక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు అన్నారు. గతం రెండు మూడు నెలల నుంచి చదువు చెప్పే పంతుళ్లు రాక విద్యార్థులు చదువుకో లేని పరిస్థితుల్లో ఉన్నారు. అదేవిధంగా తరగతి గదిలో ఫ్యాన్లు లేవు త్రాగటానికి కూడా మంచినీళ్లు లేని పరిస్థితిలో ఉన్నారని వెంటనే అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించ గలరని అలాగే నర్సాయిగూడెం పాఠశాల టీచర్ సరైన సమయానికి రాక వచ్చిన బండి వేసుకొని ఎదో పని ఉంది అని బయటికి పోతాడు విద్యార్థులు ఏమి చేయలేక బయట పనికి మిర్చి ఎరదానికి పోతారు. ప్రతి రోజు పాఠశాల పంతుళ్ళ పై మండల విద్యశాఖ అధికారి ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## ప్లేస్‌మెంట్ సాధించిన బిట్స్ స్కూల్ విద్యార్థి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు చెందిన విద్యార్థి రెహాన్ పాషా సైనిక్ స్కూల్లో 2024..25 సంవత్సరానికి గాను ప్రవేశానికి సీటు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె రజినీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె రజినీకాంత్ మాట్లాడుతూ మహమ్మద్ రెహాన్ పాషా తండ్రి గౌస్ పాషా సైనిక్ స్కూల్లో ప్రవేశానికి సీటు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. రెహాన్ పాషా సైనిక్ స్కూల్ ప్లేస్‌మెంట్ సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు రంజిత్‌రెడ్డి, రాకేష్ శర్మ స్వాతి లకు బిట్స్ స్కూల్ యాజమాన్యం డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థి రెహాన్ పాషాకు మేనేజ్‌మెంట్ వారి అభినందనలు తెలియజేస్తూ రెహాన్ పాషా విద్యలో ఇంకా ఉన్నత స్థానాలను అధిగమించాలని తెలిపారు.

## గ్రూప్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్‌సి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్‌సి అభ్యర్థులకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఇతర పోటీ పరీక్షలకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్‌సి అభివృద్ధి అధికారి తుల రవి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకు గాను 78 మంది అభ్యర్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ ఇవ్వనున్నారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు. ములుగు జిల్లా కేంద్రం నుండి గ్రూప్స్ కోచింగ్ రెసిడెన్షియల్ పద్ధతిలో ఇవ్వబడుతుందని, అర్హులైన విద్యార్థులు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి సంక్షేమభవన్‌లో గల షెడ్యూల్ కులాలు అభివృద్ధి అధికారి ములుగుకు సర్టిఫికేట్లు కులం, ఆదాయం, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటోతో కార్యాలయం ఈ నెల 27, 28 తేదీలలో సమర్పించాలని కోరారు. ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని, గతంలో శిక్షణ తీసుకున్నవారు అనర్హులుగా ప్రకటించబడునని తెలిపారు.

# పిఓటి చట్టం కింద భూమిని స్వాధీనం చేసుకోవాలి



ప్రజాపక్షం/నర్సంపేట : పట్టణంలోని కాకతీయ నగర్ శివారులోని సర్వేనెంబర్ 601/2అసైన్డ్ చేసిన భూమిని ప్రభుత్వం పివోటి యాక్ట్ ప్రకారం స్వాధీనం చేసుకోని సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. నర్సంపేట మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించి ఆర్‌ఐ రజాక్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అసైన్డ్ భూమిని రియలెస్టేట్ వ్యాపారం కోసం వాడుకుంటున్న అసైన్డ్ దారుడి నుండి భూమిని రెవెన్యూ అధికారులు తిరిగి తీసుకోవాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో దర్జాగా ప్రభుత్వ భూముల అక్రమణ చెలరేగిపోయాయన్నారు. ఈ ప్రభుత్వంలో కూడా అధికారులు అదే సహకారంతో నేటికి ఆ కబ్జాదారులు పద్దతిని కొనసాగిస్తున్నారు. భూ కబ్జాదారుల పక్షాన నర్సంపేట రెవెన్యూ అధికారులు పనిచేస్తూ ప్రభుత్వ భూములను గాలికి వదిలేస్తున్నారని, ఇది ఎంతలా అంటే రియలెస్టేట్ వ్యాపార ముఠాలకు అడ్డాలుగా రెవెన్యూ కార్యాలయంని చేసుకోని మరి కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను, అసైన్డ్ భూములను తక్కువధరకు కొనుగోలు చేసి ఎలాంటి అనుమతులు లేకుండానే అమాయక ప్రజలకు ఎక్కువధరకు అమ్మకాలు చేస్తూ కోట్ల రూపాయల సంపాదించుకుంటున్నారు. అసైన్డ్ భూములను సాగు తప్పా భూమితో వ్యాపారం చేయకూడదని పీవోటి చట్టం చెబుతున్నప్పటికి యధేచ్ఛగా అమ్మకాలు, కొనుగోలుచేస్తున్నారని ఆరోపించారు. దీనిపై అధికారుల పట్టింపే లేకుండా పోయిందని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి 601/2లో భూమిలో రియలెస్టేట్ కోసం చదును చేస్తున్నారని, తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకొట్ల అనిల్, ఎండి ఫరీదా, వర్దంతి, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, లక్ష్మి, యాకలక్ష్మి, కొంది మల్లయ్య, నాగరాజు, ఐటి పాములు, వెంకన్న, తోటకూరి రజిత తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/నర్సంపేట : శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. తొలుత తాంత్రిక పూజలు నిర్వహించారు. దేవాలయ పునః నిర్మాణ దాత, పడిపూజ దాత మిడిదొడ్డి బాబురావుపద్మవతి, దాత భూపతి లక్ష్మీ నారాయణ నాగలక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్, దొడ్డ రవీందర్, శ్రీరాం ఈశ్వరయ్య, దోమట్ల కుంట సదానందం, వంగేటి గోవర్ధన్, చింతల కమలాకర్, ఆకుల ప్రభాకర్, దొడ్డ వేణు, మల్యాల రాజు, ఆలయ అర్చకులు, గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## హన్మంతరావుకు నాచగిరిక్షేత్ర ఆహ్వాన పత్రిక

ప్రజాపక్షం/గజ్వేల్ : ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్ర నవాహ్నిక బ్రహ్మోత్సవాలు ఈనెల 29వ తేదీ నుండి ప్రారంభం కానుండగా, మంగళవారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి అన్నపూర్ణ నేతృత్వంలో ఆలయ పండితులు దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావుకు బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఉగాది పండగ వరకు ఉత్సవాలు జరగనుండగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వసతి సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా కమిషనర్ హంన్మంతరావు సూచించారు. కాగా మొదటగా కమిషనర్ ను ఆలయ తరపున ఘనంగా సత్కరించి శ్రీ స్వామివారి జ్ఞాపిక, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ పండితులు జగన్నాథచార్యులు, గోపాలకృష్ణశర్మ, సుధాకర్ పాల్గొన్నారు.

## డీకే శివకుమార్ ను కలిసిన నారేన్ ట్రస్ట్ చైర్మన్



ప్రజాపక్షం/గజ్వేల్ : కాంగ్రెస్ తరపున మెదక్ పార్లమెంటు అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ మంగళవారం నరేన్ ట్రస్ట్ చైర్మన్ చాగండ్ల నరేంద్రనాథ్ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను కలిశారు. ఈ సందర్భంగా సంపూర్ణ సహకారం అందించాలని నరేంద్రనాథ్ కోరగా, ఏఐసీసీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి తన వంతు ప్రయత్నిస్తానని డీకే శివకుమార్ హామీ ఇచ్చినట్లు నరేంద్రనాథ్ పేర్కొన్నారు.

## ప్రభ బండ్లను ప్రారంభించిన మాజీ ఎంఎల్ఏ

ప్రజాపక్షం/నర్సంపేట : తెలంగాణ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీ నర్సింహా స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం నర్సంపేట పట్టణంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ప్రభబండ్లను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. నర్సంపేట వరంగల్ రహదారి మొత్తం ప్రభబండ్ల బారులు తీరాయి. పార్టీ శ్రేణులు, అభిమానులు కేరింతలతో ఆనందంగా కొమ్మాలకు భక్తులు చేరుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## వర్గల్‌లో శ్రీ చంద్రమౌళీశ్వర విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



ప్రజాపక్షం/గజ్వేల్ : తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతున్న వర్గల్ శ్రీ విద్యా సరస్వతి ఆలయ సముదాయంలో మరో పుణ్య క్షేత్ర నిర్మాణానికి చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య మంగళవారం తెల్లవారుజామున అంకురార్పణ జరిగింది. ఎంతో మహత్యం కలిగిన, ఆధ్యాత్మిక సంపన్నుల పుణ్యపాదంతో పునీతమైన శంభూగిరి సిగలో శ్రీ పరివార సమేత చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి శ్రీ క్షేత్రం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద స్వామీజీ పర్యవేక్షణలో శ్రీకారం చుట్టగా, అనంతరం గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశనం, రక్షాబంధనం, దీక్షాధారణం, రుత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, శాలాసంస్కారం, వాస్తు, యోగిని, క్షేత్రపాలక నవగ్రహ, సర్వతోభద్ర, లింగతోభద్ర మంటపదేవతా అవాహన ఉపచార పూజలు, వాస్తు పర్యగ్నికరణం, కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ట, అవాహిత దేవతా హవనములు, జలాధివాసము, నీరాజనం, మంత్రపుష్పము తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు విశేష సంఖ్యలో తరలిరాగా, లోక కళ్యాణార్థమై శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ పుణ్య కార్యంలో శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ పాల్గొననున్నట్లు స్పష్టం చేశారు. కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి సంపూర్ణ ఆశీస్సులతో బ్రహ్మశ్రీ, తాటిపాముల నరసింహామూర్తి, బ్రహ్మశ్రీ, తీగవరపు బాల ఉమామహేశ్వర శర్మల వైదిక నిర్వహణలో ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహిస్తుండగా, భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని వివరించారు.

## గీతవృత్తి రక్షణకు గౌడ జాతి ఏకం కావాలి



ప్రజాపక్షం/నర్సంపేట : గీత వృత్తి రక్షణకై గౌడ జాతి ఏకం కావాలని మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో మోకు దెబ్బ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాలకులు తమ ఓట్ల కోసం ఎక్స్‌గ్రేషియా, ప్రమాద జీవిత భీమా, సెఫ్టీ మోకులు, మోపేడ్లు ఇస్తామని వాగ్దానాలు చేసి గద్దెనెక్కాక మరిచిపోతున్నారన్నారు. రెక్కాడితే డొక్కాడని గీతకార్మికుల తలరాత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు ప్రమాదకరమని తెలిసిన కుటుంబ జీవనం కొరకు కుల వృత్తిని గీతకార్మికులు నిర్వహిస్తున్నారన్నారు. దీనికి తోడు పాలకుల స్వార్థం కోసం గ్రామ గ్రామాన, వీధి వీధిన బెల్టుషాపులకు ప్రోత్సహించడంతో గీత కార్మికుల పరిస్థితులు దుర్భరంగా మారాయన్నారు. ఆరునెలలుగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా, హాస్పటల్ ఖర్చులు మంజూరుచేయాలన్నారు. గీత కార్పోరేషన్‌కు చైర్మన్ నియమించి నిర్వహణ కోసం రూ. 5వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకట్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గోడిశాల సదానందం, రాష్ట్ర నాయకులు గంప రజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు జూలూరి హరిప్రసాద్, నాయకులు నాంపెల్లి వెంకట్, గంప రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్త పడాలి



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : ప్రజలు ఎండా కాలం ఎండలు తీవ్రంగా కాస్తున్నందున వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని ములుగు జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ వడదెబ్బ తాకితే చిరాకు, మూర్ఛపోవడం, లేదా కోమాలోకి పోవడం లాంటివి ఏర్పడడం శరీర ఉష్ణోగ్రతలు 40 డిగ్రీ సెంటిగ్రేడ్ రావడం, తలనొప్పి, వికారం, వాంతులు, హృదయ స్పందన పెరగడం, శ్వాస పెరగడం, లాంటి లక్షణాలు కనిపిస్తాయి. పిల్లల్లో ఆకలి లేకపోవడం, విపరీతమైన చిరాకు, మూత్ర విసర్జన తగ్గడం, గుంతలు పడిన కళ్లు, మగత, మతిస్థిమితం కోల్పోవడం, మూర్చ, ఏదైనా భాగం నుండి రక్తస్రావం ఏర్పడడం లాంటి లక్షణాలు పిల్లల్లో ఏర్పడతాయని తెలిపారు. వడదెబ్బకు గురైనా వెంటనే వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లటి నీటితో శరీరాన్ని తుడవాలని, వ్యక్తికి వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని, ఓఆర్ఎస్ ద్రావణం లేదా కొబ్బరి నీళ్లు ఇవ్వాలని తెలిపారు. వడదెబ్బ నుండి రక్షించుకోవడానికి తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రజలకు అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని వైద్యాధికారి నుండి చికిత్స తీసుకోవాలని తెలిపారు.

## ఎఫ్ఎండిలో భాగంగా పశువులకు గాలికుంట టీకాలు

ప్రజాపక్షం/నెక్కొండ : నెక్కొండ మండల పశువైద్యాధికారి డాక్టర్ మమత ఆదేశాల మేరకు అప్పలరావుపేట ఎఫ్ఎండి ప్రోగ్రాంలో పాల్గొని వెటర్నరీ వాలంటరీ వర్కర్ నల్లగొండ సమ్మయ్య పశువులకు గాలికుంటు వ్యాక్సిన్ టీకాలు వేయించారు.

## చెరువు తూము లేపిన గుర్తు తెలియని వ్యక్తులు

ప్రజాపక్షం/నెక్కొండ : మండలంలోని నాగారం గ్రామంలోని పెద్ద చెరువు తూమును సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓపెన్ చేయడంతో నాలుగు నుండి ఐదు ఫీట్ల నీరు వృధాగా పంట పొలాలపై నుండి పోయినట్లు గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో తహసీల్దారు రాజకుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ హంస నరేందర్ గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. అయితే రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ విచారణలో ఏ ఒక్కరు ఫిర్యాదు చేయకపోవడం ఎవరు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారో తెలుపకపోవడంతో రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ హంస నరేందర్ తూము నుండి నీరు రాకుండా చేశారు. సోమవారం హోళి సందర్భంగా మద్యం మత్తులో ఎవరో ఈ పని చేసి ఉంటారని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే తూముకు చెందిన తాళం చెవి సంబంధిత వ్యక్తి దగ్గర ఉండగానే తూము గుర్తు తెలియని వ్యక్తులు తెరిచినట్లు సమాచారం. సంఘటన స్థలానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఒక నివేదిక తయారు చేసి తహసీల్దారుకు అందివ్వనున్నట్లు రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ హంస నరేందర్ తెలిపారు.

## బిజెపి ప్రభబండ్లు ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు రవి

ప్రజాపక్షం/నర్సంపేట : ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభబండ్లను పట్టణంలోని వరంగల్ రోడ్డులో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ర్యాలీగా జాతరకు వెళ్లారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహారాములు, జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు, మండల అధ్యక్షుడు గంగిడి మహేందర్‌రెడ్డి, నాయకులు గూడూరు సందీప్, ఆబోతు రాజు, బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం టెట్ ఫీజ్‌ను తగ్గించాలి

ప్రజాపక్షం/గజ్వేల్ : పేద విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని టెట్ ఫీజును తగ్గించాలని, పరీక్షా రుసుము పెంచడంతో విద్యార్థులకు ఆర్థిక భారంపడి పరీక్షలకు దూరమయ్యే ప్రమాదం ఉందని డిపిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు పేర్కొన్నారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. అయితే గతంలో పేపర్ 1 కు రూ 200, రెండు పేపర్ల ఫీజ్ రూ 300 ఉన్నటువంటి ఫీజ్ ను ప్రస్తుతం పేపర్ 1 కు రూ 1000 లు, రెండు పేపర్ల ఫీజ్ రూ 2000 లు పెంచడంతో అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# మృతుని కుటుంబానికి ఎంఎల్ఏ ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందించినట్లు గోపాల్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రపు రమేష్ తెలిపారు. మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వేముల భాస్కర్ మృతిచెందగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రపు రమేష్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్లేపల్లి మల్లారెడ్డి, బొమ్మ నర్సింహులు, కైసర్, సుభాష్, నాగరాజు, సత్యనారాయణ, పాండు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలికి కన్నీటి వీడ్కోలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** ఉపాధ్యాయురాలు మృతికి తోటి ఉపాధ్యాయులు బాధతప్త హృదయాలతో కన్నీటి వీడ్కోలు పలికారు. అనారోగ్య కారణంతో సోమవారం మృతిచెందిన తులసి కృష్ణవేణి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కొన్నెలో పనిచేస్తుండగా ఆమె అంత్యక్రియలకు ఎస్ రావు నగర్ కాప్రా మున్సిపాలిటీలో హాజరైన టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి చంద్రశేఖర్‌రావు, జిల్లా కన్వీనర్ జి కృష్ణ, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి, జి కనకయ్య, టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు గొట్టె కనకయ్య, శ్రీధర్, యాదగిరి, లలిత, కవిత, సులోచన, శేఖర్, శేఖర్, నిరంజని, శ్రీదేవి, లక్ష్మి నర్సమ్మ, అన్నపూర్ణ, శరత్కల, తదితరులు హాజరై కన్నీటి వీడ్కోలు పలికారు.

# మృతుడి కుటుంబానికి గోపాల్‌నగర్ ప్రజల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** గోపాల్‌నగర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వేముల భాస్కర్ అంత్యక్రియలకు మానవతా దృక్పథంతో గోపాల్‌నగర్ గ్రామ నాయకులు, ప్రజలు తమకు తోచినంత సహాయంగా రూ.18,100లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అందరూ కలిసికట్టుగా సహాయం అందించి ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి సహాయం అందించి మానవా దృక్పథం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గణపురం నగేష్, వల్లాల సత్యనారాయణ, సిరిపాటి రామదాస్, వద్ది ఎల్లయ్య, మంగళపల్లి కృష్ణమూర్తి, నీల జంపయ్య, గుండ కేశవులు, బాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఓబీసీ జాయింట్ సెక్రటరీగా బిట్ల ఉప్పలయ్య

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** జిల్లా ఓబీసీ జాయింట్ సెక్రటరీగా బిట్ల ఉప్పలయ్యను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేయగా కాంగ్రెస్‌పార్టీ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర నియామకపత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , సోనియాగాంధి, రాహుల్‌గాంధి, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టిని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఉప్పలయ్య మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# నేడు అన్నారం షరీఫ్ తైబజారు వేలం

**ప్రజాపక్షం/పర్వతగిరి :** మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీలో తైబజారు వేలం నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ. 2 లక్షలు దరావత్, రూ. 500 షెడ్యూల్ కోసం చెల్లించి టెండర్‌లో పాల్గొనాలన్నారు. టెండర్‌లో పాల్గొనే వ్యక్తులు గ్రామపంచాయతీకి ఎలాంటి బాకీ ఉండరాదని, వేలం పాటకు రూ. 5000 చొప్పున పాట పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహిన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి ఎంపీపీ, ఎంపీటీసీలు

**ప్రజాపక్షం/సంగెం :** మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం హన్మకొండలోని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఎంపీపీ కళావతి, సంగెం, నల్లబెల్లి ఎంపీటీసీలు మల్లయ్య, సుమలతతోపాటు నరహరి, రాంరెడ్డి, జగన్నాథచారి, వెంకటయ్యతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# వరంగల్ ఎంపి టికెట్ డాక్టర్ రామకృష్ణకు ఇవ్వాలి

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** వరంగల్ ఎంపీ టికెట్ డాక్టర్ రామకృష్ణ ఇవ్వాలని మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్‌రావలను కలిసి వరంగల్ జిల్లా ఉమ్మడి జిల్లా క్రైస్తవ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ రెవరెండ్ జోసఫ్ ప్రభాకర్, ట్రైసిటీ క్రిస్టియన్ సంఘం అధ్యక్షుడు పాస్టర్ ఐజాక్, సంఘం పెద్దలు, పాస్టర్లు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు క్రైస్తవ సంఘాలు, కాంగ్రెస్ వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు కృతజ్ఞతలు తెలియచేశారు. క్రైస్తవ సంఘం పాస్టర్లు రామకృష్ణ గురించి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొని కాంగ్రెస్ కోసం అహర్నిశలు శ్రమించి పేదల డాక్టర్‌గా వృత్తిరీత్యా పేద ప్రజలకు సేవలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు చేరువలో ఉండి అనునిత్యం ప్రజల కోసం పరితపించే వ్యక్తి తాను గెలిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకై వరంగల్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తాడని వరంగల్ ప్రజల కష్టసుఖాలు తెలిసిన రామకృష్ణకు టికెట్ కేటాయించాలని వారు కోరారు.



ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏలియా ఇమ్మానియేల్, పాస్టర్ సువర్ణరాజ్, జాయింట్ సెక్రటరీ ప్రసంగి లాజరెస్, పాస్టర్ అంబాల కుమార్, రాష్ట్ర నాయకుడు ఆరూరి సాంబయ్య, జిల్లా నాయకుడు వల్లాల జగన్ గౌడ్, హన్మకొండ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నంది పాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** అక్రమ కట్టడంపై రెండో నోటీసు ఇచ్చి కూల్చివేస్తాం. వంగపహాడ్ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణం చేపట్టిన ఇంటి నంబరు జారీ చేయడంపై డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా పత్రికల్లో వచ్చిన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం అనేక కథనంపై మంగళవారం ఆయన స్పందించారు. 2వ డివిజన్ ఆర్ఐ శ్రీకాంత్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూముల్లో ఎంతటి వారైనా అక్రమ కట్టడాలు చేపడితే ఆ నిర్మాణాలను దొడ్డి దారిన అక్రమంగా ఇంటి నంబర్లు తీసుకున్నా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామన్నారు. వంగపహాడ్ గ్రామంలోని నేషనల్ హైవే పక్కన విలువైన సర్వే నంబరు 516 ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపట్టి ఇంటి నంబరు తీసుకోవడంతో ఇంతకు ముందు పత్రికల్లో వచ్చిన కథనంపై ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి మొదటిసారి నోటీసులు జారీ చేశామని మరోసారి నోటీసు ఇచ్చి వారం రోజుల్లో అక్రమ కట్టడాన్ని కూల్చివేస్తామన్నారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలకు హన్మకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు జరిగి ఇంటి నంబరు సైతం జారీ అవుతున్నాయని ఆర్ఐ శ్రీకాంత్ డిప్యూటీ కమిషనర్‌కు తెలపడంతో హన్మకొండ సబ్ రిజిస్ట్రార్, హసన్‌పర్తి తహసీల్దారుకు లేఖలు రాయనున్నట్లు డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

# పంట నష్టం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** వ్యక్తిగత కక్షతోనే గడ్డి మందు స్ప్రే చేసి పంటను నష్టం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేతపాక ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ మూడు ఎకరాల్లో వరి, మొక్కజొన్న సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తునానడు. కొంత కాలంగా మా గ్రామానికి చెందిన కేతపాక రవి, భగత్, రాకేశ్వరమ్మ, సంపూర్ణలతో భూమి విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ వ్యక్తులే ఈనెల 22న రాత్రి సమయంలో నేను మూడు ఎకరాల్లో సాగుచేసుకుంటున్న వరి, మొక్కజొన్న పంటలపై గడ్డి మందు స్ప్రే చేశారని దీంతో పంట పూర్తిగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమానంతో హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని హసన్‌పర్తి పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. నా పంటను నేల పాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు కేతపాక ప్రభాకర్ దంపతులు కోరారు. తమకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

# బాధిత కుటుంబానికి అండగా గ్రామస్థుల చేయూత



**ప్రజాపక్షం/పాలకుర్తి :** మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన పసుల శ్యామల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గ్రామస్థులు వాట్సప్ వేదిక ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలనే లక్ష్యంతో గ్రామస్థులు ముందుకొచ్చి కుటుంబానికి సహాయం అందజేశారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీస్ కానిస్టేబుల్ పెంతల అశోక్ మానవతా దృక్పథంతో ఆలోచించి గ్రామంలోని వాట్సప్ గ్రూప్‌లలో ఈవిషయం తెలుపగా ప్రజలు ముందుకొచ్చి వారు రూ.40,131ల డబ్బులను మృతురాలి కూతురు జాన్విక పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించి బాండ్‌ను మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దార శంకరయ్య, దేవసాని నరేష్, మారం రవి కుమార్, జోగు గోపి, చినూరి సోమయ్య, కళ్లెం నర్సింములు, జున్ను సంపత్, బోయిని యాకయ్య, జంపాల అనిల్, మేడిద ప్రశాంత్, దొంతరబోయిన ఉప్పలయ్య, ఎల్ల స్వామి, దేవసాని ఉపేందర్ (కవి), తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పార్కు భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి



ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని లక్ష్మి నారాయణపురం గ్రామంలో గతంలో గ్రామ పంచాయితి పార్క్‌కు ఏర్పాటుచేసిన స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలని తహశిల్దార్ వెంకటేశ్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్యాల సరిత, పరుశరాములు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరావు హయాంలో ఇందిరమ్మ కాలనీ కోసం గ్రామానికి చెందిన కోరుకొండ దేవరాజ భగవాన్ బట్టర్ వద్ద సర్వే నెంబర్ 39, 41లలో సుమారు 3.30 ఎకరాలు కొనుగోలు చేసి గ్రామంలోని నిరుపేదలకు పట్టాలు పంపిణి చేశారన్నారు. అందులో కమ్యూనిటీ పార్క్ ఏర్పాటుకు పోచమ్మ దేవాలయం వద్ద 10 గుంటల భూమి కెటాయించారని అమ్మినవారి కుమారుడు నర్సింహ బట్టర్ ఆ భూమిని పార్క్ కంచె తొలగించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. గ్రామ పంచాయితి పార్క్‌ను ఆక్రమణకు గురి కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గిలకత్తుల అశోక్, పడిశ అశోక్, మజ్జిగ హైమ కుమారస్వామి, చీటూరు చంద్రయ్య పాల్గొన్నారు.

# రేవూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** పరకాల ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో మంగళవారం ఆత్మకూరు మండలంలోని పలువురు నాయకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కృష్ణం రాజు, మండల ప్రధాన కార్యదర్శి మందపల్లి ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు లింగన్న, మండల కార్యవర్గ సభ్యులు మందపల్లి కిరణ్ కుమార్, యూత్ నాయకులు మంగ రాజు, కొలగాని నరేష్, మందపల్లి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ కవిత అశోక్, సిలువేరు ప్రవీణ్, దూడ సదన్న, దూడ భీమన్న, ఉపగల రాజు,మందపల్లి మహేందర్న్ ఉన్నారు.

# దివ్యాంగులను ప్రోత్సహించిన బన్న ఐయిలయ్య

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ వడ్డేపల్లిలోని విజయపాల్ కాలనీలో ఉంటున్న ఆచార్య బన్న అయిలయ్య ఇంటిలో వారిని దివ్యాంగుల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించారు. ఇటీవల ఆచార్య బన్న అయిలయ్య ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రధానాచార్యులుగా పదవీ విరమణ పొందిన సందర్భంగా సంఘం తరపున వారికి శాలువా, మెమెంటో అందించి పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బిల్ల మహేందర్ మాట్లాడుతూ.. ఆచార్య బన్న అయిలయ్య దివ్యాంగులపై ఎనలేని ప్రేమ చూపుతారని, దివ్యాంగులైన పరిశోధన విద్యార్థులను చాలా ప్రోత్సహించి ఎందరినో డాక్టరేట్ చేసిన ఘనత ఆయనదన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షుడు , కార్యదర్శులు స్వరూప, మల్లికార్జున్, చారి, దామోదర్, నత్య తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగట్టు స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభయ్యాయి. హసన్‌పర్తి బీమారం గ్రామాలు సంయుక్తంగా ఐదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల నుంచి అలివేలు మంగ వెంకటేశ్వరస్వాముల ప్రతిమలను వ్రతంపై ప్రతిష్టించి గ్రామాల పుర వీధుల మీదుగా ఊరేగింపు నిర్వహించారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం కోలాటాల మధ్య ప్రారంభమైన శోభాయాత్ర రాత్రి 9 గంటలకు ఎర్రగట్టు దేవాలయానికి చేరుకుంది. స్వామి వారి శోభ యాత్ర సందర్భంగా భక్తులు ఎదురొచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. మేళ తాళాలు, కోలాటాల మధ్య శోభయాత్ర సాగింది. హసన్‌పర్తి సీఐ సురేష్ ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ సిబ్బంది సిద్ధం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సిబ్బంది ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు జిల్లా ఎన్నిక అధికారి కలెక్టర్ రాజ్విన్ బాష షేక్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లతో కలిసి పిఓలు, ఎపిఓలు, ఇతర పోలింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు సరిపడినట్లుగా సిబ్బందిని గుర్తించారు. అదనపు సిబ్బంది రిజర్వ్‌లో పెట్టారు. జిల్లాలో 2వేలత 945 మంది సిబ్బంది తీసుకోవడం జరిగిందన్నారు. వారికి విధుల పట్ల శిక్షణ కూడా ఇస్తామన్నారు. సిబ్బంది ఎంపికతో పాటు ఎన్నికల విధులు, బాధ్యతలపై తర్ఫీదు ఇవ్వనున్నామన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్ సింగ్, సిపిఓ ఇస్మాయిల్, డిఐఓ, ఎన్ఐసి జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్, ఈడిఎం దుర్గారావు, ఏఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఈ విషయమై చీఫ్ సెక్రెటరీ శాంతకుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుడి అయ్యే అవకాశం ఉందన్నారు. అందు కోసం 200 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ముందస్తుగా ప్రతి మండలానికి ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ధాన్యం రాకకు అనుగుణంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి కొరత రాకుండా చూడాలని,బోర్లు, చేతి పంపులు మరమ్మత్తు చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేవంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, డిఆర్‌డిఓ మొగులప్ప, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ ప్రసాద్, జిల్లా పంచాయితీ అధికారి రంగాచారి, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

## తాడిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి



**ప్రజాపక్షం/తరిగొప్పుల :** తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి బక్కయ్య గౌడ్ (52) గీత కార్మికుడు రోజు మాదిరిగాన తాటిచెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో కాలుజారి చెట్టుపై నుండి పడడంతో వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని కల్లుగీత కార్మికులు డిమాండ్ చేశారు.

## కాళేశ్వరం దేవస్థానం హుండీ ఆదాయం రూ.22.78 లక్షలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానం లో మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. దేవస్థానం ప్రధానాలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో 76 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకల హుండీ ఆదాయం రూ.22 లక్షల 78 వేల 554 సమకూరినట్లు ఆలయ ఈఓ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ పర్యవేక్షకులు సాయిబాబా, ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, యూబిఐ మేనేజర్ ప్రసాద్, వివిధ ప్రాంతాల సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో యజ్ఞంలా గోటి తలంబ్రాల దీక్ష

**ప్రజాపక్షం/గజ్వేల్ :** శ్రీరామనవమికి భద్రాచలం క్షేత్రంలో జరిగే కల్యాణ మహోత్సవానికి గోటితో ఒలిచి తలంబ్రాలు మాత్రమే వినియోగించనుండగా, ఈ అద్భుత కార్యక్రమానికి గజ్వేల్ శ్రీరామ కోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ శ్రీకారం చుట్టింది. భద్రాచల దేవస్థానం అందించిన 150 కిలోల వరిగింజలు (ధాన్యం) ఒలిచి అందించే బాధ్యత సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అప్పగించింది. రామ నామమే ప్రాణంగా భావించిన రామకోటి రామరాజు గ్రామాల్లో భక్తులను సమీకరించి గోటి తలంబ్రాలు సిద్ధం చేస్తుండగా, రిటైర్డ్ మండల విద్యాధికారి సుఖేందర్ దంపతులకు ఈ దీక్షలో అవకాశం దక్కింది. ఈ ఆధ్యాత్మిక అద్భుత కార్యక్రమంలో కుల, మతాలకు అతీతంగా, చిన్న, పెద్ద తేడా లేకుండా భాగస్వాములవుతుండడం విశేషం. రామయ్య తలంబ్రాల దీక్షలో పాల్గొనే అదృష్టాన్ని రామరాజు కల్పించడం పట్ల భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పైతరలో ఘనంగా రథోత్సవం



**ప్రజాపక్షం/కొల్చారం :** కొల్చారం మండలం పైతర గ్రామంలో మల్లికార్జున స్వామి టెంపుల్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హోలీ పండుగను పురస్కరించుకొని నాలుగు గంటలకు రథోత్సవం ప్రారంభించి గ్రామంలో ఉన్నటువంటి చిన్న పెద్దలు యువకులు అందరూ కలిసి ఆటపాటలతో డప్పు చప్పులతో కర్రలు తీంపుడు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఊర్లో వాడ వాడ తిరుగుతూ అందర్నీ అంబర పరిచేలా రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అంగరంగ వైభవంగా పైతర ఆలయ కమిటీ గ్రామ పెద్దలు అందరి సహకారంతోనే విజయవంతంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కొల్చారం మండలం పైతర గ్రామంలో మల్లికార్జున స్వామి టెంపుల్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హోలీ పండుగను పురస్కరించుకొని నాలుగు గంటలకు రథోత్సవం ప్రారంభించి గ్రామంలో ఉన్నటువంటి చిన్న పెద్దలు యువకులు అందరూ కలిసి ఆటపాటలతో డప్పు చప్పులతో కర్రలు తీంపుడు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఊర్లో వాడ వాడ తిరుగుతూ అందర్నీ అంబర పరిచేలా రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా పైతర ఆలయ కమిటీ గ్రామ పెద్దలు అందరి సహకారంతోనే విజయవంతంగా రథోత్సవ కార్యక్రమాన్ని చిన్నోళ్ల యాదవ రెడ్డి, లింగంపల్లి మల్లేశం, శివముల లచ్చయ్య, మాడ బోయిన మల్లేశం, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రథోత్సవం జరిగింది. ఈ యొక్క రథోత్సవ కార్యక్రమానికి పైతర గ్రామంలో ఉన్న యువత సాకారం తోని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా రథోత్సవ కార్యక్రమంలో పైతర గ్రామానికి చిన్నల్లు పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో బిఆర్ఎస్‌కు భారీ షాక్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి నియోజకవర్గంలో లో బిఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది.నియోజకవర్గం వ్యాప్తంగా భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేశారు.ఎంపి ఎన్నికల నేపద్యంలో ఇలా జరగటం వల్ల బిఆర్ఎస్‌కు నష్టం జరిగే అవకాశం ఉంది. భూపాలపల్లి మున్సిపాల్టీ నుండి తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి ప్రధాన అనుచరులు పైడిపెల్లి రమేష్,ముద్దమల్ల భార్గవ్,తాటి వెంకన్న, తాటి అశోక్, చెరుకుతోట శ్రీరాములు,పులి వేణు గోపాల్ గౌడ్,శ్రీరాములు తోపాటు సుమారు 200 మంది వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అట్లాగే మొగుళ్లపల్లి ఎంపిపి యార సుజాత సంజీవ రెడ్డి,వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు, తో పాటు బిఆర్ఎస్ నాయకులు మంగలపల్లి శ్రీనివాస్,మెట్టుపల్లి ఎంపిటిసి సుధాకర్,నాయకులు చందర్ తోపాటు 100 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వారికిపార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రామ్‌నర్సిహరెడ్డి, గాజర్ల అశోక్, అప్పం కిషన్, దేవన్, బుర్ర కొంరయ్య, పిప్పాల రాజేందర్ పాల్గోన్నారు.

## వెంకట్రాంరెడ్డికి పార్లమెంటు ఎన్నికల్లో డిపాజిట్ దక్కనివ్వవద్దు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** మెదక్ పార్లమెంటు స్థానం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిద్ధిపేట జిల్లా మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డికి నిర్వాసితుల ఉసురు తగులుతుందని పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి పేర్కొన్నారు. ప్రజ్ఞాపూర్ లో శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంగళవారం పరిశీలించిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొండ పోచమ్మ, మల్లన్న సాగర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసిత పేదలకు ఆయన ఎన్నో ఆశలు కల్పించి నట్టేట ముంచినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయితే తన సొంత సంస్థకు వివిధ నిర్మాణ పనులు అప్పగించి ప్రజాధనాన్ని కొల్లగొట్టిన వెంకట్రాం రెడ్డికి ఎంపీ టికెట్ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కాగా నిర్వాసితులకు ఆయన ఇచ్చిన హామీలు, ప్రకటించిన ప్యాకేజీలు ఇవ్వకుండా తీరని ద్రోహం చేసినట్లు విమర్శించారు. రాజకీయ నేతగా అవతారం ఎత్తిన పూర్వ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి నిర్వాసిత గ్రామాలను సందర్శించాలని డిమాండ్ చేశారు. ఆయనను నమ్మి రోడ్డుపాలైన పేదలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ముఖ్యంగా పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తుండగా, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేత నాగరాజు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శివులు, జిల్లా మైనార్టీ నేత అజ్గర్, నాయకులు జానీ, లక్ష్మణ్, ఆంజనేయులు యాదవ్, శ్రావణ్, బిక్షపతి, సాయి, రాములు, నర్సింలు, దత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీలో బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ

### మొట్టమొదటిసారిగా తొలగించిన కేఎంసీ కళాశాల వైద్యులు

**ప్రజాపక్షం/హన్మకొండప్రతినిధి :** కాకతీయ మెడికల్ కాలేజ్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరో సర్జరీ విభాగంలో మొట్టమొదటిసారిగా బ్రెయిన్ ట్యూమర్ చికిత్స చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన బుర్ర స్వరూప ఈ నెల 11న న్యూరో సర్జరీ విభాగంలో అడ్మిట్ అయ్యారు. ఆమెకు బ్రెయిన్‌లో ట్యూమర్ పెరగడంతో తీవ్రమైన తలనొప్పి, తల నుండి కాళ్ల వరకు నరాల బాధ, ఫిట్స్‌తో బాదపడుతూ హాస్పిటల్‌కు వచ్చారు. ఈ నెల 18న స్వరూపకు హాస్పిటల్‌లో న్యూరో సర్జరీ విభాగం హెచ్‌ఓడీ డాక్టర్ మహమ్మద్ సికిందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సచిన్, వీరేశ్, అనస్తీసియా డాక్టర్లు మురళీ, చంద్రశేఖర్, పీజీ డాక్టర్ కిరణ్ ల ఆధ్వర్యంలో ఈ శస్త్ర చికిత్స చేశారు. ఈ శస్త్ర చికిత్సకు రూ.ఐదు లక్షల నుండి సుమారు రూ.ఆరు లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఈ శస్త్ర చికిత్స రెండు గంటల సమయం పట్టింది. ఆమెకు శస్త్ర చికిత్స చేయడం విజయవంతం కావడంతో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మోహన్‌దాస్‌లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, నర్సింగ్ ఆఫీసర్‌లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధుకు మెరుగైన వైద్యం అందించాలి

**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** రాయపర్తి మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం పరామర్శించారు. హనుమకొండలోని శ్రీనివాస హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని మాజీ మంత్రి దయాకర్‌రావు తెలుసుకొని హాస్పిటల్‌కు వెళ్లి పూస మధును పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలన్నారు. మంత్రి వెంట నాయకులు ఉన్నారు.

## ఘనంగా నజరెతు ప్రార్ధన మందిర ప్రతిష్టాపన

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండల రాజుపేట (చేరుకు మెట్ట) గ్రామంలో ప్రముఖ ఫాస్టర్ ఉప్పలపాటి టిముటీ (సత్యనారాయణ) ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన యేసుక్రీస్తు నజరెతు ప్రార్ధన మందిరం ప్రతిష్టపన కార్యక్రమం లో భాగంగా యేసుక్రీస్తు ప్రార్ధన లో పాల్గొని అదేవిధంగా వారి నూతన గృహప్రవేశనికి హాజరైన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో జిల్లా హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నర్సింహారావు, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ రాజారత్నం, బ్లాక్ కార్యదర్శి, మండల యూత్ అధ్యక్షులు, పొట్రూ సమ్మయ్య, చందర్లపాటి శ్రీనివాస్, మోర్తల భాస్కర్ రెడ్డి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, తతినేని హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికేతరులతో కంప్యూటర్ ఆపరేటర్ నియామకం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** స్థానికులతో చేపట్టవలసిన కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులో స్థానికేతరులను నియమించడంతో సమయానికి విధులకు హాజరు కావడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామ పంచాయితీ క్లస్టర్ పరిధిలో కొత్తపల్లితో పాటు భీమదేవరపల్లి, విశ్వనాథ కాలనీ, ముత్తారం కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించారు. కొత్తపల్లి గ్రామ పంచాయితీలో పాలకవర్గం తీర్మాణం చేసి విధుల్లోకి తీసుకున్నారు. కాగా నియామక ప్రక్రియ వక్ర మార్గంలో జరిగిందనే విమర్శలు ఉన్నాయి. స్థానిక యువతకు అవకాశం కల్పించకుండా స్థానికేతరులతో నియామకం చేపట్టడంతో మండలంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవారు లేరా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మండలంలో అప్పుడున్న ఎంపిడిఒ చెప్పడంతో తీర్మాణం చేసినట్లు, ప్రభుత్వమే వీరి నియామకం చేస్తుందేమో అనే అభిప్రాయంలో తీర్మాణం చేసామని అప్పటి పాలకవర్గ సభ్యుల చెప్తున్నారు. స్థానికులకే మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ ఇలాంటి నియామకపు తీర్మాణాలు చేస్తామని ఎంపిడిఒ వీరేశం చెప్పారు.మండలంలోని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల వివరాలు సేకరిస్తామని ఆయన తెలిపారు.

# బిజెపితో దోస్తానా చెయ్యకపోతే అరెస్టులు



బిజెపి కుట్రలో భాగమే కవిత, కేజ్రీవాల్ అరెస్టులు

మాజీ మంత్రి,ఎంఎల్ఎ హరీశ్ రావ్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : బీజేపీతో దోస్తానా చెయ్యకపోతే అక్రమంగా అరెస్టుచేస్తుందని,బీజేపీ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవిత, కేజ్రీవాల్ ను అరెస్టు చేశారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్ రావ్ ఆరోపించారు. మంగళవారం మెదక్ బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డి,నాయకులు ఫారూఖ్ హుస్సేన్, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి లతో కలిసి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఒకే ఎజెండాతో పనిచేస్తుందని తెలంగాణ హక్కులను కాపాడేది కేసిఆర్ ఒక్కరే నని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఓటర్లను నమ్మించి మోసం చేసిందని,కాంగ్రెస్ పార్టీ పంటలు ఎండుతుంటే నాయకులు ఢిల్లీ చుట్టూ తిరుగు తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకులను విమర్శిస్తున్నాడని కేసులు పెడుతున్నడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అబద్దాల పాలన చూసి ఎంపీ ఎన్నికల్లో ఓటు వేయిలా అని ప్రశ్నించారు. వంద రోజుల పాలన ఏముందని దండగ తప్ప అని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ఎన్నికల హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 15 వేల రైతు బంధు వచ్చిన వాళ్ళు కాంగ్రెస్ కు ఓటు వేయండని, రాని వాళ్ళు బిఆర్ఎస్ కు ఓటు వేయాలని సూచించారు.నాలుగు నెలల పాలనలో 180 మంది రైతులు, 38 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఒక్కరిని పరామర్శించ లేదని విమర్శించారు. పార్టీలో చేరికల పై ప్రేమ ఉంది తప్ప, రైతులను నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ముంచిన కాంగ్రెస్ పార్టీని తప్పకుండా ఓడించాలన్నారు. ఇవన్నీ అమలు కావాలంటే ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు.రాహుల్ గాంధీ కవిత అరెస్ట్ లను ఖండిస్తే, రేవంత్ మాత్రం కవిత అరెస్ట్ పట్ల కామెంట్స్ చేశాడని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రినా లేక బిజెపి ముఖ్యమంత్రి ఆ అర్థం కావడం లేదని మండిపడ్డారు. ఎంపి ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.

## మంత్రి పొన్నంను కలిసిన గౌడ సంఘం ప్రతినిధులు



ప్రజాపక్షం/కొమురవెల్లి : రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని స్వగృహంలో కొమురవెల్లి మండల గౌడ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి, మాజీ ఎంపీటీసీ ముత్యం లక్ష్మయ్య, గౌడ సంఘం ప్రతినిధులు నర్సింలు, గురువయ్య, బిక్షపతి, సత్తయ్య, మారగోని బిక్షపతి, ఉప్పలయ్య, పర్శురాములు, యాదగిరి, నాగరాజు, నర్సింలు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 28 గొర్రెలు మృత్యువాత...



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని గోమారం గ్రామంలో బండ యాదయ్య గొర్రెల మందపై కుక్కలు దాడి చేయగా 28 గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడిన విషాదకర సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గోమారం గ్రామానికి చెందిన బండ యాదయ్య గొర్రెలను మేపుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజు మాదిరిగానే తన గొర్రెలను మేతకని తీసుకెళ్లి సాయంత్రం గొర్రెలనన్నిటిని గొర్రెల పాకలో ఉంచి, భోజనానికని ఇంటికి వెళ్ళాడు. అంతలోనే ఊర కుక్కల మంద గొర్రెలపై ఒక్కసారిగా దాడి చేయడంతో అందులో 28 గొర్రెలు అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. కుక్కల దాడిలో మరణించిన గొర్రెల విలువ సుమారు 3 లక్షల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. గొర్రెల మృతితో బండ యాదయ్య కుటుంబం రోడ్డున పడిందని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మృతి చెందిన గొర్రెలను మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపెట్లోరి మాధవరెడ్డి సోమవారం పరిశీలించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించడం జరిగినది.

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : మెదక్ జిల్లాలో వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం విడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రమేష్ తో (స్థానిక సంస్థలు), జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని , ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్, ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ ల పరిధి లో తాగు నీటి సరఫరాను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి మున్సిపాలిటీలో చివరి వార్డ్, గ్రామాలలో చివరి ప్రాంతం వరకు తాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, సరఫరాలో అంతరాయం ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సత్వరమే చేయాలని అన్నారు.

## సోషల్ మీడియాలో వచే వదంతులు నమ్మొద్దు

సిద్దిపేట పోలీస్‌కమిషనర్ డాక్టర్ అనురాధ



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : సోషల్ మీడియాలో విద్వేషకర తప్పుడు పోస్టులు, మార్పింగ్ చేసి పోటోలు , ఇతర రాజకీయ విద్వేషాలు రెచ్చగొట్టె పోస్టులు పెట్టి ,శాంతిభద్రతలు విఘాతం కలిగించే పోస్టులను పెట్టె వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ వెల్లడించారు. మంగళవారం ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు, యువకులు, ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల కార్యకర్తలు సోషల్ మీడియాలో ఫోటోలో మార్పించేస్తూ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో వాట్సాప్, ఫెసుబుక్ , ట్విట్టర్, ఇంస్టాగ్రామ్‌లో పోస్టులు పెట్టవద్దని తెలిపారు. అలా పెట్టిన వారిపై ఐటి చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల నియామవళి అమలులో ఉన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రత్యేక మీడియా సెల్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు, అసభ్యకరమైన పోస్టులు పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మీడియాలో వచ్చే పుకార్లు, వదంతులు ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాల వేదికగా చేసుకొని తప్పుడు విద్వేషకర పోస్టులు చేసిన వారిపై, షేర్ చేసినవారి సమాచారాన్ని పోలీస్ కమిషనర్ కంట్రోల రూమ్ వాట్సాప్ నెం 8712667100 సమాచారం అందించాలని, ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. యువత వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నడుచుకోవాలని సూచించారు. అసభ్యకరమైన పోస్టులు పెట్టి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సిపి సూచించారు.

## అతి తక్కువ కాలంలో ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : కాంగ్రెస్ వందరోజుల పాలనను ప్రజలుగమనిస్తున్నారని,ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో వున్నారని బిఆర్ఎస్ రాష్ట్రనేత, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. మంగళవారం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సుడా మాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు పాల సాయిరాంతో కలసి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డి కలెక్టర్‌గా, డిఆర్‌డిఎపిడిగా ఏన్నో సేవలు అందించినట్లు తెలిపారు. విద్యావంతుడు, మాజీ కలెక్టర్‌ను మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించటం పట్ల బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 29న సిద్దిపేట జిల్లా పొన్నాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపి ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి సమావేశానికి సిద్దిపేట నియోజక వర్గానికి చెందిన నియోజక వర్గం నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మెదక్ పార్లమెంట్‌పై గులాబీ జెండా ఎగురవేసేలా మాజీ మంత్రి హరీష్ రావు హాజరైదిశా నిర్దేశం, పలు సూచనలు చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు మోహన్ లాల్, జాప్ శ్రీకాంత్‌రెడ్డి, ఎల్లారెడ్డి, వజీర్, మోయిజ్, రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పెర్క మధు, మెరుగు మహేశ్, రెబల్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తుంకుంట ఫారెస్ట్‌లో గుర్తు తెలియని శవం లభ్యం



ప్రజాపక్షం/జహీరాబాద్ : సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి జహీరాబాద్ మండలంలోని తుంకుంట గ్రామంలోని అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం 10:30 గంటల సమయంలో తుంకుంట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఏ రూపుల భాస్కర్ గ్రామ శివారులో గల ఫారెస్ట్ నందు చెట్ల పొదలు తొలగించి శుభ్రం చేయిస్తుండగా కాలువ నందు ఒక మగ వ్యక్తి శవం (స్కెలిటన్) అస్తిపంజరంగా మారి కనిపించగా అక్కడ పని వారు చూసి బీట్ ఆఫీసర్ కి తెలపగా బీట్ ఆఫీసర్ భాస్కర్ వెళ్లి పరిశీలించి శవం విషయము గ్రామ మాజీ సర్పంచ్ రాజుకి, పోలీస్ వారికి తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు వెళ్లి చూడగా అక్కడ ఫారెస్ట్ నందు కాలువలో స్కెలిటన్ గా మారిన గుర్తుతెలియని మగ శవం ఉన్నదని, అతను అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్నాడని నిర్ధారించారు. బీట్ ఆఫీసర్ భాస్కర్ ఫిర్యాదు మేరకు కంప్లైంట్ తీసుకొని జహీరాబాద్ రూరల్ పోలీస్ సబ్ ఇన్స్ పెక్టర్ ప్రసాద్ స్పాట్ నందు పోస్టుమార్టం చేయించి కేసు ఇన్వెస్టిగేషన్ చేయబడుచున్నదని, ఎస్ఐ రూరల్ తెలిపిన వివరాల ప్రకారం మగ వ్యక్తి శవం యొక్క వయసు సుమారు 60 నుంచి 65 సంవత్సరాలు మధ్యలో ఉంటుందని, ఇతను ఎక్కడివాడో ఇంకా తెలియ రాలేదు, శవం గురించి వివరాలు తెలిసినచో జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సంప్రదించగలరని సూచించారు.

## పోలింగ్ సిబ్బందికి మొదటి విడత రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : పోలింగ్ సిబ్బందికి మొదటి విడత రాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు రాహుల్ రాజ్ పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించి పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను 769 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 4,164 మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని అన్నారు. అందులో 1041 మంది ప్రెసిడింగ్ అధికారులు,1041 మంది సహాయ ప్రెసిడింగ్ అధికారులు, 2082 మంది ఇతర పోలింగ్ అధికారులున్నారు. ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లో గ్రంథాలయాన్ని తెరువాలని జిల్లా కలెక్టర్‌కు వినతి..



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ : ఉద్యోగ నియామకాల పోటీ పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున పండుగ, సాధారణ సెలవుల్లోనూ జిల్లా గ్రంథాలయాన్ని తెరిచి ఉంచాలని నిరుద్యోగ అభ్యర్థులు కోరారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో తాము గత కొన్ని నెలలుగా గ్రూప్స్,డిఎస్సి,యుపిఎస్సి,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నామన్నారు. సాధారణ,పండుగ సెలవుల్లో గ్రంథాలయం తెరువకపోవడంతో తమ చదువుకు ఆటంకంమవుతుందని,లైబ్రెరియన్‌తో మాట్లాడి రోజూ గ్రంథాలయం తెరచి ఉంచేలా ఆదేశించాలని కలెక్టర్‌ను కోరినట్లు వారు తెలిపారు. నిరుద్యోగ అభ్యర్థుల సమస్యను విన్న జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తమ సమస్య పరిష్కరిస్తానని చెప్పారని వారు తెలిపారు.